క్లుప్తంగా...

స్వచ్ఛభారత్‌లో 'మెక్‌డొనాల్డ్స్'



సాక్షి,సిటీబ్యూరో: మెక్‌డొనాల్డ్స్ ఉద్యోగులు శనివారం 'క్లీన్ ప్లేస్ ఈజ్ సేఫ్ ప్లేస్'నినాదంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ట్యాంక్‌బండ్ రోడ్లపై చెత్తాచెదారాన్ని తొలగించారు.

నేడు లాలాపేటలో 'స్వచ్ఛతా హీ సేవా'



డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానాన్ని అందజేస్తున్న సిబ్బంది

లాలాపేట: గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం(నేడు) తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ. జయశంకర్ స్టేడియం వద్ద జీహెచ్‌ఎంసీ, రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛతా హీ సేవా మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం జీహెచ్‌ఎంసీ సిబ్బంది తార్నాకలోని ఆమె కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌ను కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ సిద్ధాంతాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను ప్రజలందరూ పాటించాలన్నారు.

నేడు శ్రమదాన కార్యక్రమం


లాలాపేట: 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్' అనే నినాదంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆదివారం తార్నాక చింతల్ బస్తీలోని ఫ్లై ఓవర్ వద్ద స్వచ్ఛ భారత్‌లో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో స్థానికులు, బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది'



రాంగోపాల్‌పేట్: విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన గురువును సమాజం ఎప్పటికీ మరచిపోదని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. శనివారం ఎస్డీ రోడ్డులోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ 18వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజానికి దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని అలాంటి వారిపై గొప్ప బాధ్యత ఉందని ఆయన అన్నారు. క్రమ శిక్షణకు మారుపేరైన సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వేల మంది అత్యుత్తమ ఉపాధ్యాయులను సమాజానికి అందించిందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ఎక్కువగా బాలికలే వస్తున్నారని పురుషుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈడీ, బీఈడీలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి ఆయన వాటిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాములు, ఎన్‌సీటీఈ సభ్యులు ప్రొఫెసర్ సుధాకర్, ఓయూ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ బీ లావాణ్య, ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఎడ్యుకేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు ప్రొఫెసర్ మృణాళిని, ప్రిన్సిపాల్ సిస్టర్ మేరి కుట్టీ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల వితరణ



సైకిళ్లతో విద్యార్థినులు

సనత్‌నగర్: అశోక్‌కాలనీలోని ప్రభుత్వ పాఠశాల (సనత్‌నగర్ ఓల్డ్)లో విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థినులకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం సైకిళ్లను అందజేశారు. ఒరాకిల్ సంస్థ ఆర్థిక సహకారంతో దూరం ప్రాంతం నుంచి పాఠశాలకు వస్తున్న 10 మందికి సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ సనత్‌నగర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్రానకార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ ఇళ్లు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

సనత్‌నగర్: సకల సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్రూమ్‌లను ఉచితంగా అందిస్తూ పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బేగంపేట పాటిగడ్డలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్లో మూడో విడత ఆన్‌లైన్ డ్రాలో ఎంపికైన ఇళ్ల లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎంతో గొప్పగా తన సొంత ఇంటిలో ఆత్మగౌరవంతో బతకాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం మేరకు తెలంగాణ ప్రభుత్వం రూ.9,600 కోట్ల వ్యయంతో లక్ష డబుల్ బెడ్రూమ్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. మొట్టమొదటగా ఈ కార్యక్రమం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఐడీహెచ్ కాలనీలోనే ప్రారంభమైందని ఒక్కో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు రూ.8.60 లక్షలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎంతో పారదర్శకంగా, రాజకీయ జోక్యం లేకుండా అందిస్తున్నట్లు వివరించారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్, డి.పోచంపల్లి, నిజాంపేటలలో అక్టోబర్ 2వ తేదీన కొంతమందికి, 5వ తేదీన మిగిలిన వారికి ఇళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తలసాని సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్లు మహేశ్వరిశ్రీహరి, కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, హేమలత, మాజీ కార్పొరేటర్లు ఉప్పల తరుణి, అరుణగౌడ్, రూప, నాయకులు శ్రీహరి, నరేందర్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి..

వెస్ట్‌మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్లో ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ మహిళలు 300 మందికి కుట్టు మిషన్లు, 80 మంది రూ. లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ ఆర్థిక సహాయ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఎలియాస్ అహ్మద్, కార్పొరేటర్లు కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, హేమలత, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, ఆకుల రూప, అత్తిలి అరుణగౌడ్, మైనార్టీ నాయకులు ఖలీల్, అఖిల్, ఫహీం, అబ్బాస్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలు, చర్చిల అభివృద్ధికి ప్రణాళికలు..



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి

బన్సీలాల్‌పేట్: శ్మశానవాటికలు, చర్చిల అభివృద్ధికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయిగూడలోని మూడు క్రిస్టియన్ శ్మశానవాటికల్లో రూ. 1.32 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల శ్మశానవాటికల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మూడు క్రిస్టియన్ శ్మశానవాటికల్లో కంపౌండ్ వాల్ నిర్మాణం, పాత్ వే, లైటింగ్, నీటి సదుపాయం వంటి అనేక సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అదే విధంగా బోయిగూడ శ్మశానవాటికకు ఆర్చి నిర్మాణాన్ని చేపడుతామన్నారు. క్రైస్తవ సోదరులు చర్చిల అభివృద్ధికి సంబంధించిన వివరాలు అందజేస్తే వాటి అభివృద్ధికి నిధులు మంజూరు దిశగా చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె. హేమలత, జోనల్ కమిషనర్ రవికిరణ్, ఈఈ సుదర్శన్, బాలశౌరి, ప్రతాప్, బాలస్వామి, ఆంథోని, జూట్‌పాల్, సునీల్, నాయకులు వెంకటేశన్, సుధాకర్ రెడ్డి, ముక్కా శ్రీనివాస్, రవి పాల్గొన్నారు. పాల్గొన్నారు.

పేదల సౌకర్యార్థం కమ్యూనిటీ హాళ్లు..

రాంగోపాల్‌పేట్: పేద ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాళ్లు ఉపయోగపడుతున్నాయని మంత్రి అన్నారు. శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్ట జే లైన్‌లో రూ. కోటి వ్యయంతో కమ్యూనిటీ హాల్, చుట్టలబస్తీలో రూ.12 లక్షలతో కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్లగుట్ట జే లైన్‌లో శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించడం జరుగుతుందని, బస్తీ ప్రజల అవసరాల కోసం వినియోగించుకునే విధంగా ఈ నిర్మాణాలు చేపడతామన్నారు. బస్తీ మహిళలు ఆసక్తి చూపిస్తే కమ్యూనిటీ హాళ్లల్లో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవికిరణ్, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, జలమండలి సీజీఎం ప్రభు, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్, కిరణ్మయి పాల్గొన్నారు.

నేటి నుంచి పనులు ఆపేస్తాం

కాంట్రాక్టర్స్ అసోసియేషన్



సమావేశంలో పాల్గొన్న కాంట్రాక్టర్లు

లాలాపేట: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ ఆదివారం నుంచి నిలిపివేయాల్సిందిగా సికింద్రాబాద్ మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. శనివారం నిర్వహించిన సికింద్రాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సమావేశంలో పలువురు మాట్లాడారు. దాదాపుగా గత ఏడాది కాలంగా సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాలేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందన్నారు. ఈ నేపథ్యంలో పనులను నిలిపివేయాలనీ సమావేశంలో తీర్మానించామని దీనికి కాంట్రాక్టర్లు అందరూ సహకరించాలన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే సదరు కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు గండికోట ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. విజయ్‌కుమార్, వీరయ్య, శ్రీనివాస్, రాజు, శివరాత్రి వెంకటేష్, నర్సింహ, యాదయ్య, శేఖర్, శ్రీనివాస్, రషీద్, ఆనంద్‌కుమార్, సునీల్‌కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

ఓయూకు ఐఎస్ఓ సర్టిఫికెట్



సర్టిఫికెట్‌ను అందుకుంటున్న వీసీ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. వివిధ అంశాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న ఓయూను ఐఎస్ఓ అధికారులు గుర్తించి శనివారం వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణకు సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. హెచ్‌వైఎం ఇంటర్‌నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య నేతృత్వంలో ఓయూ విభాగలను, ప్రయోగశాలలు, లైబ్రరీ, వివిధ రకాల సెల్‌లను పర్యటించి ఆడిట్ ద్వారా ఐఎస్ఓ సర్టిఫికెట్‌కు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. సహకరించిన అధ్యాపకులకు ఉద్యోగులకు వీసీ, రిజిస్ట్రార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓయూ జర్నలిజం అధ్యాపకుల ఉద్యోగ విరమణ



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కాలేజీ జర్నలిజం విభాగం అధ్యాపకులు ప్రొ.స్టీవెన్‌సన్, ప్రొ.నరేందర్ ఉద్యోగ విరమణ చేశారు. శనివారం ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ టు డే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిజం పూర్వ విద్యార్థి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు ప్రొ.నాగేశ్వర్, ప్రొ.శ్యాంసుందర్, ప్రొ.శ్రీనాథ్‌రెడ్డి, వీవీ కాలేజీ జర్నలిజం అధ్యాపకులు జి.క్రిష్టకుమార్ పాల్గొని ప్రసంగించి ప్రొ.స్టీవెన్‌సన్, ప్రొ.నరేందర్‌ను సన్మానించారు. కాగా.. జర్నలిజం విభాగంలో అధ్యాపకులు ఉద్యోగ విరమణ చేయగా మిగిలిన ఓ అధ్యాపకులు డాక్టర్ సతీష్‌ను హెడ్, బీవోఎస్ చైర్మన్‌గా రెండు పదవుల్లో నియమించారు.

9 నుంచి ఉస్మానియా పీజీ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పీజీ కోర్సుల తరగతులు ఈ నెల (అక్టోబరు) 9 నుంచి ప్రారంభం కానున్నట్లు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ఓయూ పరిధిలో 2023–24 విద్యా సంవత్సరానికి కొత్తగా ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులతో పాటు ద్వితీయ సంవత్సరం వారికి కూడా తరగతులు పునఃప్రారంభం అవుతాయన్నారు. క్యాంపస్ కాలేజీలతో పాటు అనుబంధ నిజాం, సికింద్రాబాద్ పీజీ, సైఫాబాద్, కోఠి మహిళా కాలేజీలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఇతర పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు.

హాస్టల్ వసతికి దరఖాస్తుల ఆహ్వానం..

ఓయూ క్యాంపస్‌తో పాటు అనుబంధ కాలేజీల్లోని హాస్టల్ వసతి కోసం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రెన్యువల్ చేసుకోవాలని, ప్రథమ సంవత్సరం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్‌రావు శనివారం పేర్కొన్నారు. పీజీ కోర్సుల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ నెల (అక్టోబరు) 5 వరకు మెస్ డ్యూస్ చెల్లించి హాస్టల్ వసతి, భోజన సౌకర్యం పొందాలన్నారు.

మొదటి సంవత్సరం పీజీ కొత్త విద్యార్థులు కాలేజీల్లో చేరగానే హాస్టల్ వసతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అక్టోబరు 9 నుంచి హాస్టల్ మెస్సులను (భోజనం) ప్రారంభించనున్నట్లు తెలిపారు.

'ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం విఫలం'



జాబ్‌మేళాకు హాజరైన కోట నీలిమా

సనత్‌నగర్: యువత ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమా ఆరోపించారు. డాన్‌బాస్కో దిశ ఆధ్వర్యంలో శనివారం సనత్‌నగర్ సెయింట్ థెరిస్సా ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత ఉన్నత చదువులు చదివుకున్నప్పటికీ ప్రభుత్వ తీరుతో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. దిశ ఆధ్వర్యంలో తరచూ జాబ్‌మేళాలు నిర్వహిస్తూ ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం శుభపరిణామం అన్నారు.25 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. 240 మంది విద్యార్థులు హాజరు కగా 90 మంది ఉద్యోగాలు దక్కించుకున్నారు. దిశ కో–ఆర్డినేటర్లు ఐవాన్ వాజ్, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలు తనిఖీ చేసిన కార్పొరేటర్



సరుకు వివరాలపై ఆరా తీస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు రేషన్ దుకాణాలను శనివారం కార్పొరేటర్ సామల హేమ సందర్శించి సరకులు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సరకులు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆమె డీలర్లను కోరారు. రేషన్‌కార్డుల్లో నమోదైన సభ్యులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి వేలిముద్రలు వేయడంతో పాటు వివరాలు అందించాలన్నారు. లబ్ధిదారులు తమ వివరాలు తాజాగా నమోదు చేసుకోవడం కోసం అక్టోబరు నెలాఖరు వరకు ప్రభుత్వం నిర్ణీత సమయాన్ని విధించిందన్నారు.

సివరేజ్ పైప్‌లైన్ పనులు ప్రారంభం



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట: డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలను అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. శనివారం లోహియానగర్, కొండారెడ్డి పార్కుల వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఆమె అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈలు ప్రవంతి, నిఖిత, నేతలు లింగాని శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మనోహర్, పొన్నాల రాజు, వసంత, మహ్మద్, దేవయ్య, రవి, నర్సింగ్, ఇస్మాయిల్, గౌస్, శ్రీరామ్, మల్లేష్, రామప్ప, సుజాత, రజిని పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



యాంటీ ర్యాగింగ్ నూతన కమిటీ ప్రతినిధులు

గాంధీఆస్పత్రి: ర్యాగింగ్‌ను నిరోధించేందుకు రూపొందించిన చట్టాలను ఇకపై కఠినంగా అమలు చేస్తామని సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ తీర్మానించింది. గాంధీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కృష్ణమోహన్ నేతృత్వంలో శనివారం కాలేజీ యాంటీ ర్యాగింగ్ నూతన కమిటీ మొదటిసారిగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని, ర్యాగింగ్‌కు గురైన వారు లిఖితపూర్వక ఫిర్యాదును బాక్స్‌లో వేయాలని వారి పేరు ఇతర సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు. సీనియర్లు, జూనియర్లు అనే భేదం లేకుండా సోదరభావంతో మెలగాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) పంపిన సమాచారాన్ని కమిటీ సభ్యులకు వివరించి, వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, పలు విభాగాలకు చెందిన హెచ్‌ఓడీలు యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతోనే కంటోన్మెంట్ అభివృద్ధి

కంటోన్మెంట్: రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే కంటోన్మెంట్‌లో అభివృద్ధి జరుగుతోందని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి లాస్య నందిత అన్నారు. ఆరోవార్డు నందమూరి నగర్‌లో శనివారం ఆమె బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా లాస్య నందిత మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న లాగే ప్రజలందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటానని లాస్య నందిత తెలిపారు.



ప్రచారం నిర్వహిస్తున్న లాస్య నందిత

ఓయూ ఇంజినీరింగ్ విద్యార్థుల సిటీ టూర్



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ప్రొ.శ్రీరామ్ వెంకటేష్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం విద్యార్థులు సిటీ, క్యాంపస్ టూర్ చేపట్టారు. శనివారం ఇంజినీరింగ్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరు బస్సులకు ప్రిన్సిపల్ శ్రీరామ్ వెంకటేష్ జెండా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని వివిధ ప్రధాన ప్రాంతాలతో పాటు ఓయూ క్యాంపస్‌లో పర్యటించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొ.చంద్రశేఖర్‌తో పాటు ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి పథకాలలో వికలాంగులను చేర్చండి



కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

రాంగోపాల్‌పేట్: గ్రామీణాభివృద్ధి పథకాలలో వికలాంగులను చేర్చాలని ఇన్‌క్లూసివ్ దివ్యాంగజన్ ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ (ఐడియా)–సాక్షం సంస్థలు కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతిని కోరారు. సంస్థ ప్రతినిధి బృందంలోని ఐడియా సలహాదారులు ఎస్ఎస్ మూర్తి, డైరెక్టర్ రాహుల్ హైదరాబాద్‌పర్యాటలో ఉన్న కేంద్ర మంత్రిని కలిసి వివిధ అంశాలను చర్చించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ప్రత్యేక ఆవిష్కరణ విండోను ఏర్పాటు చేయాలని సూచించారు. వికలాంగుల నైపుణ్యాలు అభివృద్ధి పరచడం, జీవనోపాధి అవకాశాలు విస్తృత పరచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం లాంటి వినూత్న పథకాలను చేపట్టాలని సూచించారు. ఐడియా–సాక్షం చేస్తున్న దివ్యాంగుల ఆర్థిక సాధికారత, ఉపాధి అవకాశాల కల్పన, వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు చేస్తున్న కృషిని మంత్రికి వివరించారు.

హస్తకళలను ఆదరించాలి



చేనేత స్టాల్‌ను సందర్శించిన పీఎల్ శ్రీనివాస్

కంటోన్మెంట్: హస్తకళలు, చేనేతపై ఆధారపడి జీవించే వారికి చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్‌జీఆర్ సిద్ధాంతి విద్యా సంస్థల చైర్మన్ పీఎల్. శ్రీనివాస్ అన్నారు. వీ హబ్ సహకారంతో కంటోన్మెంట్ అక్షర వాగ్దేవీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక మేళాను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీబీఎస్‌ఈ సూచించిన మేరకు అన్ని పాఠశాలలు గిరిజన సంఘాలకు తగిన సహకారం అందిస్తున్నాయని అందులో భాగంగానే అక్షర వాగ్దేవీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మేళాలో చేనేత, గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులను విద్యార్థుల తల్లిదండ్రులకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజనులు చేతితో తయారు చేసిన బొమ్మలు, చేనేత దుస్తులు, వివిధ రకాల తినుబండారాలు ప్రదర్శన ద్వారా అమ్మకాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనజ, వైస్ ప్రిన్సిపాల్ రచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను ఉద్యమంలా చేపట్టాలి



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న సోనమ్, సీఈఓ మధుకర్ నాయక్

రక్షణ శాఖ అడిషనల్ డీజీ

కంటోన్మెంట్: పరిసరాల పరిశుభ్రతను ఓ ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని డిఫెన్స్ ఎస్టేట్స్ అదనపు డైరెక్టర్ జనరల్ సోనమ్ యాంగ్డోల్ అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో పక్షం రోజులుగా సాగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వచ్చారు. శనివారం కంటోన్మెంట్ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన సదస్సులలో సీఈఓ మధుకర్ నాయక్, బోర్డు సభ్యుడు రామకృష్ణ ఇతర సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్, జూబ్లీ బస్ స్టేషన్, కంటోన్మెంట్ వర్క్‌షాపు, మడ్‌ఫోర్ట్ తదితర ప్రాంతాల్లో చేపట్టే కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.